# పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**

సూర్య కరీంనగర్ ప్రతినిధి



(వివరాలు 2లో)


# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 26 నవంబర్ 2023 | 8 పేజీలు


# భారాస, కాంగ్రెస్ ఎజెండా ఒక్కటే

**- కాంగ్రెస్ ఉంటే కరోనా వ్యాక్సిన్ అందేది కాదు**

**- వేములవాడ సభలో యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్**

సూర్య, వేములవాడ

భారాస, కాంగ్రెస్ అజెండా ఒక్కటేనని ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. వేములవాడలో నిర్వహించిన భాజపా సకల జనుల విజయసంకల్ప సభలో ఆయన మాట్లాడారు. వ్యక్తిగత అభివృద్ధి కోసమే ఆ పార్టీలు పని చేస్తారని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే కరోనా వ్యాక్సిన్, పేదలకు ఉచితంగా బియ్యం ఇచ్చేదా?అని ప్రశ్నించారు. ఎంఐఎంకు భయపడటం వల్లే సీఎం కేసీఆర్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించడం లేదని.. భాజపా అధికారంలోకి రాగానే ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. 'ఎన్నో ఆకాంక్షలతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ఇక్కడి పార్టీలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయి. దీనికి నిదర్శనమే ముస్లిం రిజర్వేషన్లు. భాజపాను గెలిపిస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేసి, ఆ ఫలాలు వెనకబడిన (మిగతా 2లో)



# కాంగ్రెస్‌తోనే ప్రజా తెలంగాణ

**- రాహుల్ గాంధీ సభతో జనసంద్రంగా మారిన వేములవాడ**

**- అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం**

**- వచ్చే ఎన్నికల్లో దొరల తెలంగాణ పోయి ప్రజల తెలంగాణ వస్తుంది**

**- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**

సూర్య వేములవాడ



కాంగ్రెస్ తోనే ప్రజా తెలంగాణ సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ అన్నారు. వేములవాడ పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార బహిరంగ సభలో రాహుల్ గాంధీ పాల్గొని బీఆర్ఎస్ పై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌ను భారీ (మిగతా 2లో)



## బీజేపీ అధికారంలోకి వస్తే

# కొత్త రేషన్ కార్డులు, ఫించన్లు ఇస్తాం

**- వరి కనీస మద్దతు ధర రూ. 3100 లు చెల్లిస్తాం**

**- కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటేస్తే మీ ఇండ్లను కబ్జా చేస్తరు**

**- కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్**

సూర్య కరీంనగర్ ప్రతినిధి

పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు సిద్ధంగా ఉన్నాయని, బీజేపీ అధికాంలోకి వచ్చిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కమార్ ప్రకటించారు. వీటితోపాటు అర్హులైన వారందరికీ కొత్త ఫించన్లు ఇస్తామని చెప్పారు. రైల్వే లోడింగ్, అన్ లోడింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని, వారికి తానే





స్వయంగా బీమా సదుపాయాన్ని కల్పిస్తానని చెప్పారు. అందుకయ్యే మొత్తాన్ని చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో భాగంగా తీగల గుట్టపల్లి, ఇరుకుల్ల, ఎలగందల్ గ్రామాలలో బండి సంజయ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన (మిగతా 2లో)

## మీకు ఏ ఆపద వచ్చినా

# మా ఇంటి గేటు 24 గంటలు తెరిచే ఉంటుంది

**– నా ఫోన్ ఎల్లప్పుడూ మీ కోసం అందుబాటులోనే ఉంటుంది**

**– మాయ మాటలు చెప్పే పెద్ద దొంగ బండి సంజయ్**

**– బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్**

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చినా మా ఇంటి గేటు 24 గంటలు తెరిచే ఉంటుందని, నా ఫోన్ ఎల్లప్పుడూ మీ కోసమే అందుబాటులో ఉన్నానని బీ ఆర్ ఎస్ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కొత్తపల్లి మండలం బావుపెట గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పెద్ద ఎత్తున డప్పు చప్పుళ్ళతో, కోలాటం నృత్యాలు చేస్తూ మహిళలు స్వాగతం పలికారు. మంత్రి గంగుల ఇంటింటా తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికలు రాగానే మాయ మాటలు చెప్పే దొంగ బండి సంజయ్ అని, హిందువుల (మిగతా 2లో)





# అభివృద్ధి వైపు ఉందామా ....అరాచకం వైపు ఉందామా

**- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**సూర్య -కోరుట్ల**

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి వైపు ఉందామా లేక కాంగ్రెస్ ,బిజెపి లు చేస్తున్న అరాచకం వైపు ఉందామాఅని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శనివారం పట్టణంలోని పలు వార్డులలో జరిగిన కార్నర్ మీటింగ్లలో అన్నారు. కోరుట్ల నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుం దామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీడీ కార్మికులను ఏ ఒక్క పార్టీ కూడా పట్టించుకోకుండా వారి ఓట్లు దండుకొని వారికి అన్యాయం చేశారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ బీడీ కార్మికులకు వెయ్యి రూపాయల పెన్షన్ అందించి మరో ఎన్నికలలో 2000 రూపాయలకు పెన్షన్ పెంచారని, ఈ ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పడ్డాక బీడీ కార్మికుల తో పాటు ఆసరా పెన్షన్లను ఐదు వేలకు పెంచుకుందామని అన్నారు.కేసీఆర్ ఆడబిడ్డల కోసం లక్ష రూపాయలు ఇస్తూ కళ్యాణ లక్ష్మి పథకాన్ని అమలుపరిచారని అన్నారు.అలాగే 2014 సంవత్సరం నుండి కట్ అఫ్డేట్ తీసివేసి ప్రతి బీడీ కార్మికులకు 3000 రూపాయల నుండి పెన్షన్ ప్రారంభిస్తామని తెలిపారు .సౌభాగ్య లక్ష్మి పేరుతో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి వారికి 3000 పెన్షన్ అందించి వారిని ఆదుకుంటామని అన్నారు.



ప్రతి మహిళకు ఏ ఆధారం లేకున్నా ఈ సౌకర్యాన్ని కల్పించనున్నట్లు తెలిపారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి బీమా సౌకర్యాన్ని కల్పించి 15 లక్షల వరకు ఉచిత వైద్య సహాయాన్ని అందించనున్నట్లు ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కోరుట్ల పట్టణంలోని జమ్మిగడ్డ వద్ద ఉన్న ప్రభుత్వ స్థలంలో సుమారు 1000 ప్లాట్లను తయారు చేసి సిద్ధంగా ఉంచామని ఆ ప్లాట్ లలో పట్టణానికి చెందిన ఇల్లు లేని వారికి గృహలక్ష్మి పథకం కింద లబ్ధిదారులను ఎంపిక చేసి మూడు లక్షలతో ఇల్లు నిర్మిస్తామని అన్నారు.అవినీతి లేకుండా లబ్ధిదారుల ముందే లాటరీ పద్ధతితో డ్రా తీసి ఎంపిక చేస్తామన్నారు.రేషన్ కార్డు



ఉన్న ప్రతి వారికి సన్నబియ్యం అందిస్తూ సిలిండర్ 400 కే అందించనున్నట్లు కవిత అన్నారు. ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటనలో భాగంగా కోరుట్ల నియోజకవర్గంలో ఉన్న చక్కెర ఫ్యాక్టరీని తిరిగి తాము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రారంభించనున్నట్లు ప్రకటనలు చేశారని దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసిందే బిజెపి ప్రభుత్వం అని అలాంటిది తెలంగాణ రాష్ట్రంలో షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తానని కలబోలు మాటలు చెబుతున్నారని ఆయన అమిత్ షా కాదని అబద్ధాల బాదుషా అని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో నిరుద్యోగులకు 30 లక్షల మందికి హైదరాబాద్ చుట్టుపక్కల కంపెనీలలో ఉద్యోగాలు కల్పించామని అలాగే ప్రభుత్వ ఉద్యోగాలు కూడా కల్పించి యువతకు తోడ్పాటున అందించామన్నారు. ఈ ఎన్నికలలో కోరుట్ల నియోజకవర్గంలో కల్వకుంట్ల సంజయ్ ని గెలిపించినట్లయితే తెలంగాణలోని నెంబర్ వన్ నియోజకవర్గం గా అభివృద్ధి జరుగుతుందని అన్నారు . ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే కల్వకు ంట్ల విద్యాసాగర్ రావు ,ఎమ్మెల్సీ ఎల్ రమణ ,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావసంత, మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య ,వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ తో పాటు ఆయా అవార్డుల కౌన్సిలర్లు ,నాయకులు ,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎగ్జిట్ పోల్స్ పై కేంద్ర ఎన్నికల సంఘం నిషేధం

**- పోలింగ్ కు 48 గంటల ముందు నుంచి డ్రై డే నిర్వహణ**

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పోలింగ్ కు 48 గంటల ముందు నుంచి జిల్లాలో డ్రై డే తూచ తప్పకుండా పాటించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల కమిషన్ నిబంధనలో ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి అనగా నవంబర్ 28 సాయంత్రం 5:00 నుంచి సైలెన్స్ పిరియడ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సైలెన్స్ పిరియడ్ లో ఎలాంటి సర్వేలు, ఒపినియన్ పోల్స్ , నాయకుల ఇంటర్వ్యూ, ఎన్నికల చర్చలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలులేదని, నవంబర్ 30న పత్రికలలో ఎన్నికలకు సంబంధించిన ప్రకటనలో జారీ కోసం ముందస్తుగా ఎంసిఎంసి అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎవరైనా వ్యక్తులు లేదా పార్టీలు ఎగ్జిట్ పోల్ నిర్వహించడం, ఫలితాల వివరాలను వెల్లనించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్లడం నిషేధించినందున అట్టి ఉత్తర్వులను ఉల్లంఘించిన ఎలక్ట్రో రోల్ చట్టం ప్రకారం రెండేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండు ఉంటాయని తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 126 1(%ఎ%) ప్రకారం సాధారణ ఎన్నికల పోలింగ్ ముగిసే సమయం నవంబర్ 30 సాయంత్రం ఐదు గంటలకు ముందు 48 గంటలు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నికల సమాచారం, ఒపీనియన్ పోల్ లేదా ఇతర పోల్ సర్వేల ఫలితాలను ప్రదర్శించడం పై ఎన్నికల సంఘం నిషేధం విధించినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.సైలెన్స్ పిరియడ్ లో మద్యం విక్రయాలకు పూర్తిగా నిషేధించడం జరిగిందని, మద్యం షాపులు బార్లు రెస్టారెంట్లు ఆ సమయంలో విక్రయాలు జరపరాదని కార్యకలాపాలు మూసివేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పోలింగ్ కు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లి సాధారణ ఎన్నికల కొరకు పకడ్బంది చర్యలను చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన సెక్టోరల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్ల శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి సెక్టోరల్ అధికారి పది నుండి పదిహేను పోలింగ్ కేంద్రాలు ఉంటాయని, సెక్టోరల్ అధికారులకు అందుబాటులో బిఎల్ఓ, ఎంపిడిఓ లు అందుబాటులో ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, ఈవియం సమస్యలు వస్తే వెంటనే సరిచేసి ఇవ్వాలని, సమస్య పరిష్కారం కాకపోతే ఈవియం ను మార్చాలని సూచించారు. ప్రతి సెక్టోరల్ అధికారి వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను కనీసం 3సార్లైన సందర్శించి అవసరమైన మౌళిక వసతులన్ని ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఎ వైన ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని వెంటనే పరిష్కరించాలని. పోలింగ్ ముగిసిన తరువాత ఎన్నికల యంత్రాలను జాగ్రతగ పోలీసు భద్రతతో ఆయా నియోజక వర్గా రిసెప్షన్ సెంటర్లకు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి, కలెక్టరేట్ సూప రింటెండెంట్ మాధవి, మాస్ట ర్ ట్రైనర్లు, సెక్టోరల్ అధికా రులు పాల్గొన్నారు.

## మీకు ఏ ఆపద వచ్చినా మా ఇంటి గేటు 24 గంటలు తెరిచే ఉంటుంది

(మొదటి పేజి తరువాయి)

పేరు చెప్పుకొని కాలం గడపడం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఎంపీగా గెలిపిస్తే నాలుగున్నర ఏళ్లుగా పత్తా లేకుండా పోయిన సంజయ్ ఒక్క గ్రామానికి రూపాయి నిధులు తెచ్చింది లేదని అన్నారు. తాను ఎమ్మెల్యే అయినా మంత్రి అయినా ఎల్లప్పుడూ మీ కళ్ళ ముందు కనిపించే బిడ్డను నేనని నన్ను కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే నని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో కోట్ల రూపాయల నిధులతో పల్లెల రూపురేఖలు మార్చామని ఈ అభివృద్ధి ని కొనసాగించాలని కోరారు. హైదరాబాద్ సంపదలో వాటా కోసం ఆంధ్రోళ్ల కన్ను పడిందని, బీజేపీ కాంగ్రెస్ రూపంలో ఆంధ్రోళ్లు ఒక్కటయ్యారు అని వాళ్ళ మాయమాటలు నమ్మితే మన పిల్లల భవిష్యత్ అంధకారం అవుతుందని అన్నారు. తనకు బావుపెట్, ఆసిఫ్ నగర్ గ్రామం సెంటిమెంట్ అని కష్టకాలం లో ఆదుకున్న గ్రామం ఇది అని తెలిపారు.

## భారాస కాంగ్రెస్ ఎజెండా ఒకటే

(మొదటి పేజి తరువాయి)

వర్గాలకు అందేలా చర్యలు తీసుకుంటాం. నీళ్లు, నిధులు, నియామకాల డిమాండ్‌తో రాష్ట్రం ఏర్పడితే.. కేసీఆర్ ప్రభుత్వం ఏ డిమాండ్‌నూ నెరవేర్చలేకపోయింది. యూపీలో కూడా 2017 కంటే ముందు ఇలాంటి పరిస్థితే ఉండేది. అక్కడున్న యువకులు, నిరుద్యోగులు అప్పట్లో ఆత్మహత్య చేసుకునే పరిస్థితుల వచ్చాయి. ఆరేళ్లలో అక్కడ ఆరు లక్షల ఉద్యోగాలు కల్పించాం. డబుల్ ఇంజన్ సర్కార్ అంటే డబుల్ ఇంజిన్ స్పీడుతో ఉపాధి, శాంతిభద్రతలు కల్పించడం అని యోగి అన్నారు. మోదీ ప్రధాని అయ్యాక అంతర్జాతీయంగా భారతదేశం తలెత్తుకునే స్థాయికి ఎదిగిందని యోగి అన్నారు. తాను ఇచ్చిన హామీలను నెరవేర్చని స్థితిలో ఉన్నందునే పార్టీ పేరును తెరాస నుంచి భారాసగా కేసీఆర్ మార్చుకున్నారని విమర్శించారు. వేములవాడ భాజపా అభ్యర్థి వికాస్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను యోగి ఆదిత్యనాథ్ కోరారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే ప్రజా తెలంగాణ

(మొదటి పేజి తరువాయి)

మెజారిటీతో గెలిపించాలని కోరారు. 1200 మంది విద్యార్థులు బలిదానాలు చేసుకుంటే వచ్చిన తెలంగాణలో నేడు కల్వకుంట్ల కుటుంబం కబంధహస్తాల మధ్య బంధీ అయిందన్నారు.బీఆర్ఎస్ సర్కారు ప్రజల కళలను నాశనం చేసిందని, విద్యార్థుల భవిష్యత్తును పక్కనపెట్టి కుటుంబ భవిష్యత్తును చూసుకుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా,గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్య వికాసం, ఆరు గ్యారెంటీలను తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని మేనిఫెస్టో విడుదల చేశామన్నారు. పదేళ్లుగా కేసీఆర్ ప్రభుత్వం చేసిన అవినీతి డబ్బులను బయటకు తీసి ప్రజలకు పంచుతామన్నారు, నరేంద్ర మోదీ, కేసీఆర్ ఇద్దరూ ఒకటేనని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వ అవినీతిలో ఇద్దరూ భాగస్వాములనే అన్నారు. మోదీ ప్రభుత్వం తన ఎంపీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేసిందని, నా ఇంటిని కూడా ఖాళీ చేసేందుకు పూనుకుందని మండిపడ్డారు. దేశ సంపదను ప్రధాని మోదీ తన స్నేహితులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక రెండు లక్షల కొలువులు ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని రాహుల్ గాంధీ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. రాష్ట్రంలో పేదలకు హామీ ప్రకారం ఇల్లు కట్టించలేదని, కాళేశ్వరం ప్రాజెక్టులో, మిషన్ భగీరథలో కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు. రైతుల భూముల దోపిడీకి పాల్పడ్డారని, దేశంలోనే ఎక్కువ నిరుద్యోగం తెలంగాణలో ఉందన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని.. ఇంత జరుగుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయల రుణమాఫీ 24 గంటల్లోపు చేస్తామన్నారు. కార్యక్రమం లో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బీజేపీ అధికారంలోకి వస్తే కొత్త రేషన్ కార్డులు, ఫించన్లు ఇస్తాం

(మొదటి పేజి తరువాయి)

మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థిపై 27 కేసులున్నయ్. అవన్నీ భూకబ్జాలు, బ్లాక్ మెయిల్, చీటింగ్ కేసులే గంగుల కమలాకర్ పై కూడా భూకబ్జాలు, అక్రమ సంపాదన, ఈడీ కేసులున్నయ్ వీళ్లదద్దరికీ కబ్జాల చరిత్రే. పొరపాటున వీళ్లలో ఎవరిని గెలిపించినా మీ ఇండ్లను కూడా కబ్జా చేసేం దుకు వెనుకాడరు. ఆలోచించుకుని ఓట్లేయండి" అని కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కోరారు. తాను వాళ్ల మాదిరిగా భూకబ్జాలు, అక్రమ దందాలు చేయలేదని ప్రజల కోసం పోరాడితే కేసీఆర్ 74 కేసులు పెట్టి వేధిస్తున్నారని చెప్పారు. "నాది అభివృద్ధి చరిత్ర ప్రజా పోరాటాల చరిత్ర. ఎవరి పక్షాన ఉంటారో ఆలోచించు కోవాలని కోరారు. గ్రామాల్లో పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వలే. ఒకరిద్దరికి తప్ప దళిత, బీసీ బంధు ఇవ్వలే ఉద్యోగాలు, ఉపాధి లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నరు. వడ్ల కటింగ్ పేరుతో భారీ దోపిడీ చేస్తున్నరు. 40 కిలోల బస్తాకు 3 కిలోలు తరుగు.. ఈ లెక్కన క్వింటాలుకు 10 కిలోలు తాలు పేరుతో గంగుల దోచుకుంటు న్నరు.కేసీఆర్ ఇస్తానన్న ఫ్రీ యూరియా ఇయ్యనేలేదు. సబ్సిడీలు బంద్ పెట్టి రైతు బంధు పేరుతో ఎకరానికి 10 వేలు మాత్రమే ఇస్తే%ౖౖ% మోదీగారు ఒక్క ఎకరానికి ఎరువులు, సాయం పేరిట 20 వేలకు పైగా రైతులకు లాభం చేస్తున్నరు.కేసీఆర్ రైతులేమైనా బిచ్చగాళ్లనుకున్నవా? ఒక చేత్తో 10 వేలిచ్చి మరో చేత్తో తాలు, కటింగ్ పేరుతో 20 వేలు దొబ్బుతున్నవ్. పంట నష్టపోతే పరిహారం ఇయ్యకుండా గోస పెడుతున్నవ్ అని అన్నారు. అందుకే బీజేపీ అధికారంలోకి వస్తే వడ్లకు కనీస మద్దతు 3 వేల 1 వంద రూపాయలు ఇస్తం. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఫసల్ బీమా కింద సాయం చేస్తాం.. ఎరువుల సబ్సిడీ, కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో ఎకరానికి 24 వేలకుపైగా లబ్ది చేకూరుస్తాం.. దేశానికి అన్నంపెట్టే రైతన్న తల ఎత్తుకుని తిరిగేలా చేస్తామని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం. ఏటా ఉచితంగా 4 సిలిండర్లు ఉచితంగా సరఫరా చేస్తాం. చదువుకునే పిల్లలందరికీ ఉచితంగా లాప్ టాప్ లు అందజేస్తాం అని అన్నారు.

# దివ్యాంగులకు టీఆర్ఎస్ పాలనలోనే సరైన న్యాయం

## - టీఆర్ఎస్ కు మద్దతు పలికిన దివ్యాంగులు - టీఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

కాంగ్రెస్ పాలనలో దివ్యాంగులు 50 రూపాయల పింఛన్ల కోసం నానా కష్టాలు పడ్డారని, కానీ టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 4000 రూపాయలు పింఛన్ తీసుకోవడం ద్వారా సరైన న్యాయం జరిగిందని మరోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి పింఛను 6000 రూపాయలు పెంచనున్నారని హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గ టీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని వెంకట సాయి గార్డెన్ లో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా దివ్యాంగుల కోసం ఆలోచించిన ప్రభుత్వం లేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగుల కోసం ఆలోచించి దేశంలోనే ఎక్కడ లేని విధంగా 4,000 పెన్షన్ ఇస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు కేసీఆర్ అని అన్నారు. దివ్యాంగులకు ఒక ఆసరాగా నిలుస్తూ వారి



బాగోగుల కోసం తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వస్తే పెన్షన్ ని 6000 చేస్తామని గొప్ప నిర్ణయం తీసుకున్నారని అన్నారు. రానున్న రోజుల్లో దివ్యాంగుల కోసం మరిన్ని పథకాలు అమలు చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ ని ఐదు లక్షల నుంచి 15 లక్షలకు పెన్షన్ పెంచుతున్నామని, సౌభాగ్య లక్ష్మి పేరుతో అర్హులైన మహిళలందరికీ ప్రతినెల 3000 అందిస్తామని అన్నారు. దీంతో పాటు గ్యాస్ సిలిండర్ ని కూడా కేవలం 400 కి అందించనున్నామని ఆయన అన్నారు. రైతు భీమా లాగానే కేసిఆర్ ధీమా ఇంటింటికి భీమా అని ఒక పథకం ప్రవేశపెట్టారని అందులో రేషన్ కార్డు ఉన్న ఇంటి పోషకులు మరణిస్తే ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయల భీమా మొత్తాన్ని అందించనున్నామని అన్నారు. తాము అడగకుండా తమ బాధలను అర్థం చేసుకున్న సీఎం కేసీఆర్ తమ పింఛన్లను మొదలు 1500 ఆ తర్వాత 3000 తర్వాత 4000 మళ్లీ అధికారంలోకి వస్తే 6000గా మార్చనున్నారు అన్న విషయం దివ్యాంగులు మర్చిపోరని అందుకే తమ ఓట్లన్నీ గంపగుత్తగా టీఆర్ఎస్ పార్టీకి వేస్తామని దివ్యాంగుల ఐక్యవేదిక నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌశిక్ రెడ్డి సతీమణి పాడి శాలిని రెడ్డి, వర్ధినేని రవీందర్ రావు, ములుగురి ప్రభాకర్, కౌన్సిలర్ కల్లేపల్లి రమాదేవి, పూర్ణ చందర్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పావని గౌడ్, దివ్యాంగుల సంఘ నాయకులు రాజిరెడ్డి, నారాయణరెడ్డి, రాజు, సౌజన్య, లతా రెడ్డి, లక్ష్మణమూర్తి, సమ్మయ్య, డిష్ రమేష్, నాయకులు, పాల్గొన్నారు.



## ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని నిలబెట్టాలి

### - ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి. వినోద్ కుమార్

**సూర్య, హుజురాబాద్**

సబ్బండ వర్గాలకు టీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో మేలు చేస్తుందని, అందుకే ఆ ప్రభుత్వాన్ని ఓటు వేసి నిలబెట్టాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసమే పని చేయాలని, అలాంటి ప్రభుత్వాలను ప్రజలు స్వచ్ఛందంగా నిలబెట్టుకోవాలని, అప్పుడే ప్రభుత్వాలు చేసిన పనికి విలువ దక్కుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం గురించి ఆలోచించి దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోనే సంక్షేమ పథకాలు ఉన్నాయని అన్నారు. దేవుని గుడి లేని ఊరు ఉండదు అలాగే టిఆర్ఎస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకం అందని ఇల్లు ఉండదని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఎన్నో పార్టీలు తమ పబ్బం గడుపుకోవడానికి ఎన్నికల గండం గట్టెక్కడానికి ఎన్నో వాగ్దానాలు, మోసపూరిత మాటలను, విషపూరిత ప్రసంగాలను చేస్తారని, అవన్నీ ప్రజలు పట్టించుకోకూడదు అని అన్నారు. ఏది మంచి ఏది చెడు అనే విషయం విజ్ఞులైన ప్రజలు ఆలోచించాలని అప్పుడే నిజంగా ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాలు మనగలుగుతాయని అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఎన్నికల్లో గెలవలేక సీఎం కేసీఆర్ పై అనేక అసత్య ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. అయినా కూడా ప్రజలు వారు చేసే అసత్య ప్రచారాలను మోసపూరిత వాగ్దానాలను నమ్మడం లేదని అన్నారు. ఇప్పటి వరకు సీఎం కేసీఆర్ ఏ మాట చెప్పినా వాటిని నిలబెట్టారని, భవిష్యత్తులో కూడా నిలబెట్టుకుంటారని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్లడానికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, నాయకులు చందా గాంధీ, అజయ్, సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు, పింగిలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డిని గెలిపించాలని విస్తృత ప్రచారం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రామకృష్ణాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి పాడి కౌశిక్ రెడ్డి ని గెలిపించాలని కౌశిక్ రెడ్డి తమ్ముడు పాడి ప్రతీక్ రెడ్డి నిషిత దంపతులు పేర్కొన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో రామకృష్ణాపూర్ గ్రామ సర్పంచ్ మ్యాకల సమ్మిరెడ్డి, వైస్ ఎంపీపీ లత శ్రీనివాస్, ఉప సర్పంచ్ దూడపాక రాజ కొమురయ్య, వార్డు మెంబర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కౌశిక్ రెడ్డి గెలవాలని ప్రత్యేక పూజలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం ఘన్ముకులలో భవాని శంకర ఆలయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పాడి కౌశిక్ రెడ్డి గెలుపొందాలని ఘన్ముకుల బిఆర్ఎస్ నాయకులు కోడె మొక్కు చెల్లించి 101 కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జున్నుతుల సునిత మల్లారెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కట్కూరి మధుసూధన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కాంతాల రాజిరెడ్డి, యూత్ అధ్యక్షుడు గాజుల విజయ్, సీనియర్ నాయకులు ఎడ్ల రాఘవ రెడ్డి, గుడిపాటి శివారెడ్డి, భగవాన్ రెడ్డి, శంకర్ రెడ్డి, రాజ కొంరయ్య, సత్యనారాయణ, సాగర్, రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో బర్రె మృతి

**సూర్య కరీంనగర్ రూరల్**



కొత్తపల్లి మండలం కాజీపూర్ గ్రామంలో వెంగళ చిన్న కొండయ్య అనే రైతు చెందిన బర్రె కరెంట్ షాక్ తో చనిపోవడం జరిగింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణం గానే తన బర్రె చనిపోయింది అని రైతు ఆవేదన చెందారు. తనకు నష్ట పరిహారం చెల్లించాలని అధికారులను కోరారు.

## స్వరూప అంత్యక్రియలో పాల్గొన్న ప్రణవ్

### - కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

### - అండగా ఉంటానని హామీ

**సూర్య, వీణవంక**



జమ్మికుంట పట్టణంలో గురువారం జరిగిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు హాజరై తిరుగు ప్రయాణంలో వీణవంక మండలానికి వెళ్తున్న కార్యకర్త స్వరూప మృతి విషయం తెలిసిందే. కాగా శుక్రవారం రాత్రి ఆమె స్వగ్రామం అయినటువంటి మానకొండూరు మండలంలోని ఈదుల గట్టపల్లి గ్రామంలో అంత్యక్రియలు జరగగా ఆ అంత్యక్రియలకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్ వెళ్లి ఆమె అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంతేకాకుండా ఆమె కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రణవ్ వెంట పత్తి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్యాం సుందర్ రెడ్డి, మండల నాయకులు నల్లగొండ రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, బంజారా సతీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## రాజకీయ పార్టీలు న్యాయం చేయాలని డిమాండ్

### -హుజురాబాద్ లో నిరుద్యోగ ర్యాలీ

**సూర్య హుజురాబాద్**

హుజురాబాద్ లోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరుద్యోగ యువత నిరసనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని,ఏ నాయకుడు నిరుద్యోగుల గోసల గురించి ఏ ప్రచార సభలో,ప్రెస్ మీట్ లలో ప్రస్తావించకపోవడం బాధాకరం అన్నారు.ఎన్నికల ప్రచారంలో ఓట్ల కోసం వాగ్దానం చేయడం కాదు.ప్రజలకు,నిరుద్యోగల ఎదుగుదలకు ఏం చేశారో సమాధానం చెప్పాలని కోరారు.మాటలకు మాత్రమే పరిమితం అయి పనులు చేసింది ఏమీ లేదన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతోంది.ఏ అవకాశం లేక యువత ఆత్యహత్యలు చేసుకుని పరిస్థితి వస్తుంది. ఎన్నికల వేళ పార్టీల పేరుతో కొందరు చదువుకున్న విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలను అణచివేయాలని చూస్తున్నారని అన్నారు.ఈ నిరసన కార్యక్రమానికి మద్దతునిచ్చిన సామాజిక వేత్త సబ్బని వెంకట్ మాట్లాడుతూ...నిరుద్యోగులకు కావలిసిన ఉద్యోగవకాశాలను ప్రభుత్వాలు కల్పించాలని,అన్ని నియోజక వర్గ ప్రాంతాల్లో పరిశ్రమలను ఏర్పాటు చేయాలని, విద్యను పేదలందరికి ఉచితంగా అందించాలని,దేశానికి,రాష్ట్రాలకు యువతే వెన్నుముక అని తెలిపారు..ఈ కార్యక్రమంలో నిరుద్యోగలు,పలువురు యువకులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ యువతి బర్రెలక్క అలియాస్ శిరీష కు మద్దతు ఇవ్వండి

### -జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షుడు అభిలాష్ గౌడ్

**సూర్య, శంకరపట్నం**



స్వాతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోషల్ మీడియా సెన్సేషన్ బర్రెల్లక్క అలియాస్ శిరీష కు మద్దతు ఇవ్వాలని జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షుడు అభిలాష్ గౌడ్ పేర్కొన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలో నిరుద్యోగులతో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నోటిఫికేషన్లు, ప్రభుత్వ ఉద్యోగం రావడం లేదు అని బర్రెలు కాచుకుంటూ తన అసమ్మతి స్వరాన్ని వినిపించినందుకు గాను శిరీషపై గతంలో అక్రమ కేసులు పెట్టారని, ప్రచార సమయంలో వారి కుటుంబ సభ్యులపై భౌతిక దాడులను పూర్తిగా నిరుద్యోగ యువత తరపున ఖండిస్తున్నామని తెలపారు. నిరుద్యోగుల తరపున ప్రశ్నించే గొంతుకలు, ప్రజాస్వామిక పోరాట పటిమ కలిగిన యువతి, యువకులు రాజకీయ అరంగ్రేటం చేయాలని, అసెంబ్లీలో అడుగు పెట్టాలని, వారికి పూర్తిగా ప్రజాసంఘాల నేతలు బీసీ సంఘాలు, నిరుద్యోగ యువతీ, యువకులు సంఘీభావం తెలపాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు అఖిల్, శ్రీకాంత్, వంగోజు సాగర్, అఖిల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మత్స్య కార్మిక మండల అధ్యక్షుడిగా ఎలవేన సదయ్య

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ మత్స్య కార్మిక సంఘం మండల అధ్యక్షునిగా ఎలవేన సదయ్య ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మిట్టు సాయి కుమార్ కు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బండి మల్లేష్ లు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన హుజురాబాద్ నియోజకవర్గ అభ్యర్థి వొడితల ప్రణవ్, మండల అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అందించే ఆరు గ్యారంటీలను గడప గడపకు వివరిస్తూ వొడితల ప్రణవ్ విజయానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్రబోయిన స్వామి, ఎలవేన శ్యాంసుందర్, రమేష్, నాగయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నను రారాజు చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం

## - రైతన్నకు అండగా నిలిచిన కారు గుర్తుని గెలిపించండి- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**

తెలంగాణ రాష్ట్రంలో రైతన్నను రారాజుగా చేసింది తెలంగాణ ప్రభుత్వమేనని, రైతన్నకు అండగా నిలిచిన కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ మండలం రాజనగరం, ఆలూర్, వీరాపూర్, ధర్మాజీపేట, కైరిగూడెం, వస్తాపూర్,దావన్ పల్లి,కట్కా పుర్ గ్రామాల్లో జగిత్యాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ ప్రజలను కలిసి తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రైతు ప్రజల జీవన విధానంలో మార్పు వచ్చిందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడంతో ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదన్నారు.మన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని,తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రైతులకు కరెంటు కష్టాలు లేవని, వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడంతో



పాటు,ప్రైవేటు రంగంలో లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. అలాగే కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాలు పెంచామన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే విడతల వారీగా ఆసరా పెన్షన్లను 5016 పెరుగుతుందన్నారు. కెసిఆర్ భీమా పథకం ఇంటింటికి ధీమా అని,తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 5 లక్షల కేసీఆర్ బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేసి,అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందజేయడం జరుగుతుం దన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబ మహిళలకు నెలకు 3000 చొప్పున జీవనభృతి,కెసిఆర్ ఆరోగ్య రక్ష పథకం ద్వారా పేదలకు 15 లక్షల వరకు ఆరోగ్య బీమా, మహిళలకు 400కే గ్యాస్ సిలిండర్, మహిళా సమైక్య సంఘాలకు సొంత భవనాలను నిర్మిస్తామన్నారు.అలాగే బిఆర్ఎస్ అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం అని రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్తు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇస్తున్న రైతుబంధు సాయాన్ని పదివేల నుండి దశలవారీగా 16 వేలకు, దివ్యాంగులకు 6016 రూపాయల పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. గత పది ఏళ్ల క్రితం తెలంగాణలోని పల్లెలు ఏ విధంగా ఉండే? తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ పల్లెలు ఏ విధంగా అభివృద్ధి చెందాయో ప్రజలు గమనించాలన్నారు.బిఆర్ఎస్ పార్టీ అంటేనే అభివృద్ధి, సంక్షేమమన్నారు.ప్రజలు కాంగ్రెస్, బిజెపి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.ఎన్నికల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే బిఆర్ఎస్ పార్టీకే ప్రజలు ఓటు వేసి గెలిపించా లన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తనను ఆశీర్వదించి మరోసారి జగిత్యాల ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి, జెడ్పిటిసి సభ్యురాలు జాదవ అశ్విని,పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు,ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు,మండల ,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి

## - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కల్వకుంట్ల దీప్తి

**సూర్య- కోరుట్ల**



అభివృద్ధి చూసి ఓటు వేయండి అనిలోకల్ అభ్యర్థిని గెలిపించండి అని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు కల్వకుంట్ల దీప్తి ప్రజలను కోరారు. శనివారం కోరుట్ల పట్టణంలోని 16 వార్డులు వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి లతో కలిసి కల్వకుంట్ల దీప్తి గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందిస్తున్నారని అన్నారు. పెన్షన్ దారులకు 5000 పెన్షన్ పెంపుదల జరుగుతుందని, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి నిరుపేదకు ఇంటి స్థలం తో పాటు గృహలక్ష్మి పథకం ద్వారా రూ 3 లక్షలు అందించడం జరుగుతుందన్నారు. నిరుపేద మహిళలకు కూడా ప్రతి నెల రూ 3 వేల పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అందరి సంక్షేమం తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రభుత్వం ఏర్పడ్డాక అందించే సంక్షేమాల గురించి తెలియజేస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ బి.ఆర్.ఎస్ అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు నిస్వార్ధంగా ప్రజాసేవ చేశారని, రాష్ట్రంలో ఈ నియోజకవర్గంలో జరగని అభివృద్ధి కోరుట్ల నియోజకవర్గంలో జరిగిందని తెలిపారు. ఈ ప్రచారంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అన్వర్, రేంజర్ల కళ్యాణి, బిఆర్ఎస్ పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు బలిజ శివప్రసాద్, వార్డ్ అధ్యక్షుడు పసుల చిన్నయ్య, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సామల వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి యాతం కృష్ణంరాజు, ఉయ్యాల శేఖర్, గోరుమంతుల సత్తయ్య, ఉయ్యాల శోభన్, మైస అనంతరావు, భూపెల్లి నగేష్, అరిసె గంగ నరసయ్య, వార్డులోని మహిళలు, మైనార్టీ సోదరీమణులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో బిజెపి కౌన్సిలర్లు చేరిక

**సూర్య కోరుట్ల టౌన్**



బిజెపి పట్టణ అధ్యక్షుడు దాసరి రాజశేఖర్,బిజెపి 11వ వార్డు కౌన్సిలర్ దాసరి సునీత - రాజశేఖర్, బిజెపి 12వ వార్డు కౌన్సిలర్ మోలుమురి ఆలేఖ్య - రాజ మురళి నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరడం జరిగింది.

# నేడు జగిత్యాలకు రానున్న సీఎం కేసీఆర్

## - భారీ బహిరంగ సభ కు ఏర్పాట్లు పూర్తి

**సూర్య జగిత్యాల**



జగిత్యాలకు సీఎం కేసిఆర్ ఆదివారం రానున్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా బహిరంగ సభ లో ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో జగిత్యాల పట్టణంలోని గీతా విద్యాలయం గ్రౌండ్ లో సభ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి మరో రెండు రోజులే గడువు ఉండటంతో సీఎం జగిత్యాలలో పర్యటించడం చర్చానీయంశంగా మారింది. సీఎం పర్యటనతో పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంగా బి ఆర్ ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మళ్ళీ గెలిపించండి..

## -ఆర్యవైశ్యులను కోరిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాలను గత ఐదు సంవత్సరాలుగా అన్ని రంగాల్లో అబి, వృద్ధి పథంలోకి తీసుకువెళ్లిన ామని అన్నారు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. పట్టణంలోని నారాయణ దాసు ఆశ్రమంలో శనివారం జగిత్యాల పట్టణ వైశ్య సంఘ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని వైశ్య ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు జి ఆర్ దేశాయ్, జిల్లా గంగాధర్, మంచాల కృష్ణ, గోలి శ్రీనివాస్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పోలింగ్ ఏర్పాట్లు పరిశీలించిన అబ్జర్వర్ బసవ రాజేంద్ర..

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఎన్నికల పోలింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఎన్నికల పరిశీలకులు హెచ్.బసవ రాజేంద్ర అన్నారు. శనివారం రోజున గొల్లపెల్లి, చిల్వకోదూరు, ధర్మరాం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంలలో వసతులు, బ్యారికేడ్ ఏర్పాట్లు,పోల్ చిట్టీల పంపిణీ పనులను పరిశీలించారు. ఆయన వెంటపోలీస్ పరిశీలకులు వివేకానంద సింగ్ పాల్గొన్నారు. అనంతరం పవిత్ర కోటి లింగాల దర్శనం చేసుకున్నారు.




# రెండో భార్యకు కుటుంబ పెన్షన్ చెల్లింపు సాధ్యం కాదు.

**సూర్య జగిత్యాల**



మొదటి భార్య ఉండగా రెండో భార్యకు పెన్షన్ చెల్లింపు సాధ్యం కాదని కర్ణాటక హైకోర్టు స్పష్టం చేసిందని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు,న్యాయవాది హరి ఆశోక్ కుమార్ పెన్షనర్ల కుటుంబాల సమాచారం కోసం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబ పెన్షన్ ను చట్ట బద్ధంగా గుర్తింపు పొందిన భార్యకు మాత్రమే చెల్లిస్తారని ఆ తీర్పు లో పేర్కొంది.పంచాయతీ రాజ్ శాఖ లో పనిచేసిన ఉద్యోగి మరణించగా తాను ఆయన రెండో భార్యనని ,తనకు కుటుంబ పెన్షన్ ఇవ్వాలని ఓ మహిళ హైకోర్టును ఆశ్రయించింది.విచారణ జరిపిన ఏక సభ్య ధర్మాసనం ..మొదటి భార్య జీవించి ఉన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకొని ఆమె వినతిని తిరస్కరించింది.దీనిపై ఆమె అప్పీలు చేయగా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపి ,సింగిల్ బెంచ్ తీర్పును సమర్థించిందని పెన్షనర్స్ సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ తెలిపారు.



# నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణానికి చెందిన శ్రీ పార్వతి పరమేశ్వర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని మిషన్ కాంపౌండ్ ఏరియాలో నివాసం ఉంటున్న నిరు పేద లకు దుప్పట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళా శ్రీ అధినేత గుండేటి రాజు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య,రాయికల్**

రాయికల్ మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బర్కం మల్లేష్ తండ్రి,సింగరావుపేట గ్రామ మాజీ సర్పంచ్ బర్కం రాజయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట ఎంపీపీ సంధ్యారాణి, జెడ్పిటిసి జాదవ్ అశ్విని, వివిధ గ్రామాల టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల యాదవ సంఘం నాయకుల పరామర్శ.

రాయికల్ మండల యాదవ సంఘం మాజీ మండల అధ్యక్షుడు,సింగారావుపేట గ్రామ మాజీ సర్పంచ్ బర్కం రాజయ్య యాదవ్ మరణించగా, వారి కుమారుడు, ప్రస్తుత మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ ను రాయికల్ మండల యాదవ సంఘం నాయకులు పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, రాజయ్య యాదవ్ అంత్యక్రియలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు వాసరి రవి యాదవ్,ప్రధాన కార్యదర్శి లాల్పావుల రాజన్న యాదవ్,మండల నాయకులు ఆసరి మల్లేష్ యాదవ్,కొమురయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



### ఐదేళ్లు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ కు అవకాశం ఇస్తే

# మంథని నియోజకవర్గానికి ఏం చేసింండ్రు

### - మంథని మున్సిపల్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన చైర్‌పర్సన్ పుట్టశైలజ

**సూర్య మంథని**

గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్సోళ్లకు అవకాశం ఇస్తే ఐదేండ్లు ఏం చేశారని ప్రజలు ఆలోచన చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. శనివారం మంథని మున్సిపల్ పరిధిలోని 12వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ గారికి అండగా నిలిచి ఆశీర్వదించాలని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక ఏండ్లు మంథనిలో అధికారంలో ఉండి అనేక పదవులు పొంది మంథని అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ వారు పట్టించుకోలేదన్నారు. కేవలం అధికారం, కుర్చీల కోసమే ఆరాటపడ్డారే కానీ ప్రజల అవసరాలు తీర్చాలని ఆలోచించలేదన్నారు. అలాంటి నాయకులు మళ్లీ ఓట్ల కోసమే వస్తున్నారని, వాళ్ల నమ్మి మరోసారి మోసపోవద్దని సూచించారు. నాలుగేండ్లు అవకాశం ఇస్తే మంథని రూపురేఖలుమార్చి అభివృద్ధి చేసిన చరిత్ర పుట్ట మధూకర్‌దని, కష్టాలు, కన్నీళ్లు తుడిచే నాయకుడని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడంతోపాటు పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా అనేక సేవలు అందించారని ఆమె గుర్తు చేశారు. అధికారం, పదవులు వచ్చాక పట్టణాలకు పరిమితమయ్యే నాయకులను కాకుండా మీ కళ్ల ముందు ఉండే నాయకుడిని ఆదరించాలని ఆమె అన్నారు. తొమ్మిదేండ్ల



బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నాయకత్వంలో మంథని అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి పట్టణ సుందరీకరణకు శ్రీకారంచుట్టడం జరిగిందని, మీ ఆశీస్సులతో ఆనాడు సర్పంచ్‌గా, ఈనాడు మున్సిపల్ చైర పర్సన్‌గా, పుట్ట మధూకర్ గారి చొరవతోనే అభివృద్ధితో పాటు పట్టణ ప్రజల అవసరాలను గుర్తించి సౌకర్యాలు కల్పించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సర్పంచ్‌లు,ఎమ్మెల్యే, మంత్రులు ఉండి కూడా చేయని అభివృద్ధినిచేసి చూపించామని అన్నారు. పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా గెలిస్తే ప్రతి పేద కుటుంబానికి భరోసా ఉంటుందన్నారు. అంతేకాకుండా బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనీఫెస్టోలో పొందుపర్చిన ప్రతిపథకం పేదవర్గాలకు మేలు చేస్తాయని అన్నారు. ఈ పథకాలతో పాటు పుట్ట మధూకర్ గారు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గొప్పగా సేవలు అందిస్తారని, మీ బిడ్డల భవిష్యత్ బాధ్యత తీసుకుంటారని అన్నారు. సేవ చేసే నాయకుడు కావాలా ఐదేండ్ల కోసారి ఓట్ల కోసం వచ్చే నాయకుడు కావాలో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఆగమై కాంగ్రెస్‌కు ఓటేస్తే ఐదేండ్లు మళ్లా గోసపడుతామని ఆమె అన్నారు. ఎన్నికలు వచ్చాయని అధికారం పదవుల కోసం ఆరు అబద్దపు పథకాలతో మన ముందుకు వస్తున్నారని, ఐదేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఏమీ చేయనోళ్లు ఆరు పథకాలు ఎలా అమలు చేస్తారని ఆమె ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు అవుతాయనే విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ మూడోసారి రావడం ఖాయమని, మంథనిలో సైతం కారు గుర్తుకు ఓటు వేసి మీ బిడ్డగా పుట్ట మధూకర్‌ను ఆదరించి ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్, స్థానిక కౌన్సిలర్ వేముల లక్ష్మి,, మున్సిపల్ కౌన్సిలర్లు వీకే రవి, గర్రెపల్లి సత్యనారాయణ, గుండా పాపారావు, శ్రీపతి బానయ్య, కో ఆప్షన్ సభ్యులు ఎస్ కే యాకూబ్, గట్టు రాధాకృష్ణ, గౌడసంఘంనాయకులు వేముల సమ్మయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు మాచిడి సత్యనారాయణ గౌడ్, పొన్నం మోహన్ గౌడ్, మాచిడి శ్రీనివాస్ గౌడ్, వేముల రంజిత్ గౌడ్, పొన్నం చంద్రయ్య గౌడ్, తాటి సమ్మయ్య గౌడ్, మాచేడి కృష్ణ గౌడ్, పూదరి సాగర్ గౌడ్, భారీ సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకు భారత రాజ్యాంగ పుస్తకం అందించిన జడ్పిటిసి తగరము సుమలత శంకర్ లాల్

**సూర్య మంథని**



ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఎక్లాస్పూర్ గ్రామానికి విచ్చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ మంథని జడ్పిటిసి తగరము సుమలత శంకర్ లాల్ లు భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఆయనకు అందించి ఘనంగా సన్మానించారు. బహుజన బిడ్డగా మంథని నియోజకవర్గంలోని అనేక వర్గాలకు సేవ చేసిన ఘనత మొట్టమొదటి వారు అన్నారు రాజ్యాంగం అందించిన హక్కులను, ప్రభుత్వ ఫలాలను దళిత బడుగు బలహీన వర్గాలకు అందించిన చరిత్ర పుట్ట మధుకే దక్కుతుందని వారు పేర్కొన్నారు బహుజన ముద్దుబిడ్డ గెలిస్తేనే నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి సమన్యాయం జరుగుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో ఎక్లాస్పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గువ్వల రాజు, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి మంథని లక్ష్మణ్, మాజీ సర్పంచ్ ఉడారి రాములు, మాజీ సర్పంచ్ జంజర్ల పల్లవి శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉడుత లింగయ్య, కట్టే కొల్ల సదానందం,బొడ్డు మహేందర్ మైదం శ్రీధర్, చెన్నవేన సంపత్, గొర్రె రమేష్, బుర్ర సది, పోయిల సమ్మయ్య, మంథని శ్రీకాంత్, బూడిద సంజయ్, బొడ్డు కిష్టయ్య ఆకుల తిరుపతి, ఓదెలు పలువురు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రా యుధమని, ప్రతి ఒక్కరు న్యాయ బద్ధంగా తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని కాల్వ శ్రీరాంపూర్ క్రిసెంట్ పాఠశాల ప్రిన్సి పల్ సయ్యద్ నసీర్ అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని క్రిసెంట్ పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ నసీర్ ఆధ్వర్యంలో ఓటు హక్కు పై మండల కేంద్రంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి ప్లకార్డులతో ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కును నిర్భయంగా ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే అవకాశం ఒక్క ఓటు కే ఉందన్నారు. ఓటర్లు రాజకీయ నాయకుల ప్రలోభవాలకు గురి కాకుండా స్వేచ్ఛగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు వేయాలన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బైరి రాజ వీరు,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

**తారుపల్లిలో..**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తారుపల్లి గ్రామంలో నో బ్యాగ్ డే సందర్భంగా తారుపల్లి హైస్కూల్ నందు విద్యార్థులచే మాక్ పోలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురు విద్యార్థులు నామినేషన్ వేయడం, ఓటింగ్ లో పాల్గొన్నారు. ఓటు వేయడం ఎంతో చాల సంతోషంగా ఉందని ప్రలోభాలకు గురి కాకుండా ఓటు వేయాలని తమ తల్లిదండ్రులకు సైతం అవగాహన కల్పిస్తామని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## మున్నూరు కాపుల మద్దతు పుట్ట మధుకే

**-వచ్చే ఎన్నికల్లో బహుజన బిడ్డ గెలుపు ఖాయం**

**-మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్**

**సూర్య మంథని**

మున్నూరు కాపుల మద్దతు జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ కే అని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నుండి ఎమ్మెల్యేగా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ విజయకేతనం ఎగరవేస్తున్నారని మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి మున్నూరు కాపులంతా ఏకం కావాలని, మున్నూరు కాపులంతా మున్నూరు కాపు బిడ్డకే మద్దతు పలకాలని కోరారు. మున్నూరు కాపు బిడ్డ అయినా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ను సీఎం కేసీఆర్ గుర్తించి మంథని నుండి అసెంబ్లీ అభ్యర్థిత్వం ఖరారు చేసినందుకు సీఎం కేసీఆర్ కు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ కు మద్దతు తెలుపుదామని మేము ఇక్కడికి వచ్చామని, మంథని కి వచ్చేటప్పుడు జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చేసినటువంటి అభివృద్ధిని కళ్లారా చూసామని వారు తెలిపారు. మంథని నియోజకవర్గం లో ఉన్న మున్నూరు కాపులంతా ఒక్కటై మున్నూరు కాపు బిడ్డ అయినా పుట్ట మధుకర్ ను గెలిపించుకుంటే అసెంబ్లీలో మున్నూరు కాపుల సంక్షేమం కోసం ఆయన కృషి చేస్తారని పేర్కొన్నారు. పదవిలో ఉన్నా లేకున్నా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్ని వర్గాల వారి అభివృద్ధికి కృషి చేశారని, అలాంటి వ్యక్తిని అసెంబ్లీకి పంపిస్తే ఖచ్చితంగా మున్నూరు కాపుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తారని గుర్తు చేశారు. ఇప్పటికైనా మున్నూరు కాపులు ఆలోచించి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఇక్కడి బహుజన బిడ్డ అయినా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో ఉపాధ్యక్షులు యల్ అనిల్, యం రమేష్ కుమార్, కే వినోదు కుమార్, సెక్రెటరీ కే సురేష్ కుమార్, సత్యనారాయణ, వెంకన్న, శ్రీనివాస్, ప్రకాష్, కృష్ణ స్వామి, కొండ బాలయ్య, యేడే లీ వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సంపత్, శ్రీరాములు, తెలంగాణ యూత్ ప్రెసిడెంట్ బండి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-కెవిపిఎస్ జిల్లా కార్యదర్శికల్లెపల్లి అశోక్**

**సూర్య-పెద్దపల్లి టౌన్**




కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాలు, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో పెద్దపల్లి లో కోటి సంతకాల సేకరణతో చలో ఢిల్లీ డిసెంబర్ 4న కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. భారత రాజ్యాంగ స్థానంలో మను అధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బిజెపిని తిరిగి అధికారంలో రాకుండా ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని అట్టడుగు వర్గాలైన దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాలు సామాజిక సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ నేడు 11 గంటలకి పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉంటుందని కావున అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఈ సంతకాల సేకరణ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోదుంపల్లి శ్రవణ్, అరికిల్ల రాజలక్ష్మి, కమల,నవీన్,నరహరి, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కవాతు నిర్వహించిన మంథని పోలీసులు

**సూర్య మంథని**

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంథనిలో సివిల్ పోలీసులు, సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో ఎన్నికలు సజావుగా నిర్వహించుకోవాలని ఉద్దేశంతోముఖ్య కూడళ్ళలో శాంతిభద్రతల కోసం కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంతిని ఎస్ఐ కిరణ్ కుమార్, మంథని ఎస్ఐ 2 రాణి, రామగిరి, కమాన్పూర్, ముత్తారం ఎస్సైలు రవి ప్రసాద్, రాములు, మధుసూదన్ రావు, ఏ ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

## మానకొండూర్ బిజెపి అభ్యర్థి ఆరేపల్లి మోహన్

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

బిజెపిఅన్ని వర్గాల ప్రజల సంక్షేమం , అభివృద్ధి కోసం పనిచేస్తుందని, జరగబోయే ఎన్నికల్లో బిజెపికి అండగా నిలవాలని , మానకొండూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని అసెంబ్లీ అభ్యర్థి , మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్ అన్నారు. శనివారం మానకొండూరు మండలంలోని కొండ పల్కుల , తిమ్మాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆరెపల్లి మోహన్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని, రాష్ట్రాన్ని కాంగ్రెస్ దశాబ్ద కాలాలు ఏలిన కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీలు ఎన్నికల్లో లబ్ధి పొందడానికి అనేక హామీలు గుప్పించి , ప్రజానీకాన్ని మోసం చేస్తుందని



దుయ్యబట్టారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ లు ప్రకటించిన హామీలు వాగ్దానాలన్ని ఆయా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసమేనన్నారు. రాష్ట్రం లక్షల కోట్ల అప్పుల్లో ఉంటే కొత్త పథకాలు ఎలా అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. సర్కార్ భూములు అమ్మడం, కొత్త అప్పులు చేస్తేనే రాష్ట్రం నడిచే పరిస్థితి ఉందని , అలాంటప్పుడు వేలకోట్ల హామీలను ఆ రెండు పార్టీలు అమలు చేసే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు పథకాల అమలు కోసం భూములు అమ్ముతారా...? కొత్తగా అప్పులు చేస్తారా..? పన్నులు పెంచుతారా ..? అనే విషయాన్ని ప్రజలకు స్పష్టం చేయాలన్నారు. ఆచరణ సాధ్యం కానీ హామీలను ప్రకటించిన కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీలను నమ్మి మోసపోవద్దన్నారు. భారతీయ జనతా పార్టీ ఆచరణ సాధ్యమయ్యే హామీలను మాత్రమే ప్రకటించిందని , వాటితో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు నియోజకవర్గ అభివృద్ధి కంటే , సొంత ఎజెండాలే ముఖ్యమని, వారిది స్వలాభ రాజకీయ కాంక్ష అన్నారు. నియోజకవర్గం పై,



ఇక్కడి సమస్య లపై పూర్తి అవగాహన ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉందని, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ఆలోచించి పనిచేసే మీ బిడ్డగా నన్ను జరగబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని, బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ప్రచార సందర్భంగా పలు గ్రామాల యువకులు బిజెపిలో చేరారు. ఇట్టి ప్రచార కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి , తిమ్మాపూర్ మండలం అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, నాయకులు శ్రీనివాస్ , తిరుపతిరెడ్డి మానకొండూరు , తిమ్మాపూర్ మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## యువకుల కోరిక మేరకు గ్రంధాలయ ఏర్పాటు.

### -గంగారాం- లింగమ్మ ట్రస్ట్ చైర్మన్ గడ్డం భూమరెడ్డి

**సూర్య - కథలాపూర్**

మండలంలోని భూషాన్ రావు పేటలో గడ్డం లింగమ్మ – గంగారాం ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రంధాలయం ఏర్పాటు చేయనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ గడ్డం (సీడ్స్) భూమ రెడ్డి తెలిపారు. గ్రామ యువకుల కోరిక మేరకు గ్రంధాలయ ఏర్పాటు చేస్తున్నామని, గతంలో ఈ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేశామని, భవిష్యత్తు లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఏలేటి మారుతి, లిగారెడ్డి, ఆనంద్, సాగర్, అంబటి రవి,నవీన్ తదితరులు ఉన్నారు.

## ప్రణుతి కళాశాల వార్షికోత్సవం

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని ప్రణుతి జూనియర్ కళాశాల 19వ వార్షికోత్సవాన్ని లక్ష్మి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఇట్టి సందర్భంగా కళాశాల చైర్మన్ మ్యాకల రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక కళారూపాలలో ప్రతిభ ను పెంచుకోవాలని, క్రమశిక్షణతో చదువుతూ ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలను సాధించే దిశగా నిత్యం ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలోకరస్పాండెంట్ గూడూరు రాము,ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు,డైరెక్టర్లు గట్టు వినయ్ కుమార్, ఉడుత రమేష్,మచ్చ శేఖర్, గంగారెడ్డి పాల్గొన్నారు.




## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ లో రాణించిన భూపతిపూర్ విద్యార్థులు.

**సూర్య,రాయికల్**



జగిత్యాల లో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో రాయికల్ మండలం భూపతిపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలు ట్రిపుల్ జంప్ లో సమీర్ మొదటి స్థానాన్ని సాధించాడు. జూనియర్ విభాగంలో మారంపల్లి లక్ష్మీ శశాంక్ హై జంప్ లో మొదటి స్థానాన్ని సాధించాడు, అలాగే లాంగ్ జంప్, హై జంప్ సీనియర్ విభాగంలో సమీర్ ద్వితీయ స్థానాన్ని సాధించాడు. కాగా వీరిని ప్రధానోపాధ్యాయురాలు రమణి,సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, ఎస్ఎంసి చైర్మన్ రాజేంద్రప్రసాద్,ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఊషన్నపల్లి పల్లి గ్రామానికి చెందిన గౌడుగు మధునయ్య పూరిగుడిసె శనివారం ప్రమాదవశాత్తు కాలిపోయింది. కాగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ సంఘటన స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట నాయకులు బాలసమ్మయ్య, మాదాసి సతీష్, గుడ్ల సంపత్, కాల్వ వేమారెడ్డి, నేదురు రమేష్ తదితరులు ఉన్నారు.

## సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవాలు

### పెద్ద ఎత్తున హాజరైన భక్తులు

**సూర్య చిగురు మామిడి.**

చిగురుమామిడి మండలంలో పాము బండ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా వెలుగొందుతున్న అటువంటి శ్రీస్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రత మహోత్సవాలు శనివారం అత్యంత వైభవపీతంగా శ్రీశ్రీశ్రీ హూమేష్ గురు స్వామీజీ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు చిగురుమామిడి, కరీంనగర్, హుస్నాబాద్, భీమదేవ రపల్లి, కోహెడ,సైదాపూర్,సిద్దిపేట వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించుకొని స్వామివారి కృపకు పాత్రులు అయినారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమము కూడా పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తేరాల సత్యనారాయణ, తొలుగురు మోహనరెడ్డి,గూడెం లక్ష్మి,రాజిరెడ్డి,ముక్కెర సదానందం,భూపతి నరసింహారెడ్డి,మిడివెల్లి వెంకటయ్య, తేరాల అమర్, వెంకటమలు,సంతోష్,సునీల్, ప్రవీణ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆశీర్వదిస్తే మీ ఇంటి బిడ్డగా

## - పేరు నిలబెట్టేలా అభివృద్ధి చేస్తా - బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

**సూర్య మంథని రూరల్**

మీ ఇంటి బిడ్డగా నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అనేక మంచి పనులే చేశానని, ఎంతో మందికి సాయం అందించానని అయినా కాంగ్రె స్సోళ్లు తనను చెడ్డోనిగా చిత్రీకరించే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ వాపోయారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా శనివారం మంథని మండలం ఖానాపూర్ ఎగ్లాస్పూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఎమ్మెల్యేగా, ఈనాడు జెడ్పీ చైర్మన్‌గా ఖానాపూర్ గ్రామానికి అనేక అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. మంథని నుంచి ఎల్‌మడుగు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలనే ఆలోచనతో ఇప్పటికే బండ్ల మడుగు దాకా రోడ్డు వేశామన్నారు. అలాగే నల్లవాగుపై కల్వర్టు నిర్మించి రైతుల కష్టాలు తీర్చామన్నారు. ఇలాంటి అభివృద్ధి పనులే కాకుండా ఎంతో మంది పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లు, విద్యార్దుల చదువులు, ఆస్పత్రులకు సాయం, మధ్యాహ్న బోజనాలు పెట్టి విద్యార్దుల ఆకలి తీర్చామని ఆయన తెలిపారు. అనేక సేవలు, అభివృద్ధి పనులు మీ కళ్ల ముందే కన్పిస్తుంటే కాంగ్రెస్సోళ్లు మాత్రం వంద అంబండాలు వేస్తున్నారని అన్నారు. రామగిరి మండలానికి చెందిన ఓ బీద బిడ్డను ప్రజాప్రతినిధిని చేసి అందలం ఎక్కిస్తే ఈనాడు తాను బెదిరింపులకు గురి చేశానని, తనవద్ద రికార్డులు ఉన్నాయంటూ మీడియా ముందు చెప్పిందని, ఈనాటి వరకు ఆ రికార్డులను బయటకు తీసుకురాలేదని అన్నారు. అంత కాకుండా వంద అంబండాలు వేసినోళ్లు ఒక్కటి కూడా నిరూపించలేక పోయారన్నారు. తాను మీ కళ్ల ముందే ఎంపీపీగా, జెడ్పీటీసీగా, ఎమ్మెల్యేగా, జెడ్పీచైర్మన్‌గా ఎదిగానని, ఇప్పటివరకు ఏ తప్పు చేయకుండా ముందుకు సాగుతున్నానని అన్నారు. ఏ తప్పుచేయ కుండా మీకు సేవ చేస్తూ ఎదిగితే రాజకీయంగా అడ్డు వస్తున్నాడని కాంగ్రెస్సోళ్లు తనను ఖతం చేయాలని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మాజీ నక్సలైట్లను, రౌడీలను, స్మగ్లర్లను పార్టీలోచేర్పించుకుని తన అడ్డు తొలగించు కునేందుకు అనేక కుట్రలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మనోడు ఎమ్మెల్యే అయితే ఎన్ని పనులు అయినవని, కాని వాడిని ఆదరిస్తే ఏం జరుగుతుందని ప్రజలు చర్చించాలన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక పనులు చేశామని, ఎంతో మందికి సాయం అందించామని, అదే కాంగ్రెస్సోళ్లు గొప్పగా ఆలోచనచేసి ఉంటే ఇంకా ఎంత మంచిగా అభివృద్ధి జరిగి ఉండేదని, కానీ వాళ్లు అలా ఆలోచన చేయరని, కేవలం ఓట్లు, సీట్లుమాత్రమే కావాలని ఆయన విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో గొప్ప



పథకాలు అమలు అవుతాయని, ఈపథకాలతో పాటు తాను సొంతంగా కొన్నిసేవలు అందిస్తామని అన్నారు. నిత్యం మీ బిడ్డల భవిష్యత్ గురించే ఆలోచన చేస్తున్నానని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రతిఏటా పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లు, హైదరాబాద్‌లో చదువుకునే పేద విద్యార్దులకు హస్టల్ వసతి కల్పించి రూపాయి ఖర్చు లేకుండా చదివించే బాధ్యత తనదేనన్నారు. అంతేకాకుండా గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు మంజూరీచేయించి మూడు లక్షలతో పాటుతాను సొంతంగా కొంత సాయం చేసి ఇంటి నిర్మాణాలు చేయించి ఇస్తానని హామీ ఇచ్చారు. పథకాలు, సేవలు ముందుకు సాగాలంటే కేసీఆర్ సర్కార్ రావాలన్నారు. మీ ఇంటి బిడ్డగా ఆదరించి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే పేరు నిలబెట్టుకునేలా అభివృద్ధి, సేవలు అందిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

# మున్సిపల్ ఉద్యోగిపై కౌన్సిలర్ భర్త బూతు పురాణం ?

## - కమీషన్లకు సహకరించడం లేదని అక్కసు - తలుచుకుంటే క్షణాల్లో ట్రాన్స్ఫర్ చేయిస్తానని బెదిరింపులు

## - బూతు పురాణం పట్ల మున్సిపల్ ఉద్యోగుల విస్మయం

**సూర్య రాజన్న సిరిసిల్ల**

అభివృద్ధి పనులలో కమిషన్లకు సహకరించడం లేదని మున్సిపల్ అధికారిని బూతులు తిట్టిన వ్యవహారం సిరిసిల్ల పట్టణంలో చర్చనీయాంశం అవుతోంది. సిరిసిల్ల మున్సిపాలిటీకి ఇటీవల బదిలీపై వచ్చిన ఓ అధికారిని అధికార పార్టీ కౌన్సిలర్ భర్త ఇష్టం వచ్చినట్టు బూతులు తిట్టిన సంఘటనపై ప్రస్తుతం సిరిసిల్లలో తీవ్ర చర్చ జరుగుతోంది.వివరాల్లోకి వెళితే సిరిసిల్ల పట్టణంలోని ఒక వార్డులో భారీ బడ్జెట్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.ఈ పనుల నుండి అ కౌన్సిలర్ కు కమీషన్ పూర్తి స్థాయిలో అందలేదనే అక్కసుతో,కౌన్సిలర్ భర్త పురపాలక సంఘంలోని ఆఫీసర్ తో కయ్యాని దీగాడని సమాచారం.తాను చెప్పినట్లు చేయాలని, లేదంటే క్షణాల్లో ట్రాన్స్ ఫర్ చేయిస్తానని హెచ్చరించడం తోపాటు తాను తలుచుకుంటే క్షణాల్లో ట్రాన్స్ఫర్ చేయించగలరని బెదిరించినట్లు సమాచారం. అంతేకాకుండా తీవ్ర పదజాలంతో భూతుపురాణం చదివినట్లు పురపాలక సంఘంలో ,పట్టణంలో తీవ్ర చర్చ జరుగుతుంది. ఆది నుంచి వివాదాస్పదుడు అయిన కౌన్సిలర్ భర్త నిర్వాకంపై మున్సిపల్ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల విధుల్లో ఉండడంతో ఎన్నికలు అయిపోయిన తర్వాత ఈ విషయంపై తాడోపేలో తేల్చుకోవాలని భావిస్తున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే పై అధికారులకు ఫిర్యాదు చేయాలే కానీ కమిషన్లు రాలేదని సైట్ వద్దని బూతు పురాణం చదవడం పట్ల మున్సిపల్ ఉద్యోగులు విక్మయం వ్యక్తం చేస్తున్నారు.మునిసిపల్ లో కౌన్సిలర్లే కాకుండా వారి భర్తలు పెత్తనం చెలాయిస్తూ అధికారులను బూతులు తిట్టడం పట్ల ఉద్యోగులు అసహనం



వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ కు సైతం సమాచారం అందిందని, ఎలక్షన్లు అయిపోయిన తర్వాత చట్టపరమైన చర్యలకు సిద్ధం కావాలని సదురు ఉద్యోగికి సూచించినట్లు సమాచారం. శుక్రవారం జరిగిన ఈ సంఘటన ప్రస్తుతం సిరిసిల్ల పట్టణంలో తీవ్ర చర్చకు దారితీస్తోంది ప్రజా ప్రతినిధుల దురుసు ప్రవర్తన పై ప్రజల నుంచి నిరసన వ్యక్తం అవుతోంది.




## ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలి

**సూర్య మేడిపల్లిబి**



ఈ నెల 30వ తేదీన జరుగబోయే అసెంబ్లీ నియోజక వర్గ ఎలక్షన్ లలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసి వారి వారి ఓటు హక్కును వినియోగించు కోవాలని శనివారం రోజు కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ డీ ఇషాక్ గ్రామ ప్రజలను కోరారు.ఎలక్షన్ పోలింగ్ కేంద్రాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేయటం జరుగుతుందని, ఉదయం7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఓటు హక్కును వినియోగించు కావాలని,ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత మైన వాతావరణం లో ఓటు హక్కును వినియోగించు కావాలని కోరారు.గ్రామ పంచాయతీ కార్యాలయం ద్వారా వికలాంగులకు వీల్ చైర్ ను,వయో వృద్ధులను పోలింగ్ కేంద్రాల వద్దకు తీసుక వెళ్లేందుకు ప్రత్యేక వాహన సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఓటర్లు వారికి కల్పించిన సౌకర్యాలను ఉపయోగించు కొని ఓటు హక్కు సద్వినియోగించు కోవాలని కోరారు.



## కేటీఆర్ కే యాదవ సంగం మద్దతు

**సూర్య తంగళ్లపల్లి**

చిన్న లింగాపూర్ గ్రామంలో యాదవ సంఘం నాయకులు కేటీఆర్ కు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసి తీర్మానం కాపీని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు కు అందించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ అభివృద్ధి చేసిన మంత్రి కేటీఆర్ కే మా మద్దతు అంటూ తెలిపారు. సెస్ చైర్మన్ చిక్కాల మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామాలలో మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మిరాల భాస్కర్ యాదవ్ మాట్లాడుతున్న కేటీఆర్ సహకారంతో సంఘాన్ని మరింత బలవృతం చేస్తామని యాదవులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు. మండల అధ్యక్షుడు రాజన్న మాట్లాడుతూ అన్ని కులాలు ఆత్మగౌరవంతో ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కమ్యూనిటీ భవనాలు మంజూరు చేశారు. రాబోయే రోజుల్లో కుల సంఘాలకు మరిన్ని ప్రత్యేక నిధులు తెచ్చి కమ్యూనిటీ హాల్స్ పూర్తి చేస్తామని తెలిపారు. జడ్పిటిసి పూర్మాని మంజుల రామలింగారెడ్డి మాట్లాడుతూ చెప్పిన పనులు చేశాము చేసే పనులు మరిన్ని ఉన్నాయి అండగా నిలవండి అన్ని పనులు మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధిలో చిన్నలింగాపూర్ గ్రామాన్ని ముందు వరుసలో నిలుపుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు బొలవేని ఎల్లం యాదవ్, గ్రామ సర్పంచ్ అవినాష్ రెడ్డి,ఎంపీటీసీ బైరినేని రాము, మండల రైతు సెల్ అధ్యక్షులు మోహన్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవేందర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాజేశ్వరరావు,బీఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్ కుమార్, యూత్ అధ్యక్షులు బిక్షు, సీనియర్ నాయకులు వర్కల మల్లేశం,వెంకటేష్,రామచంద్రం, ఎల్లారెడ్డి,కిషన్ రెడ్డి, చిరంజీవి, శ్రీ కృష్ణ యాదవ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య డిసబుల్ వెల్ఫేర్ సొసైటీ మద్దతు కేటీఆర్ కే

**సూర్య తంగళ్లపల్లి**

మండేపల్లి కెసిఆర్ నగర్ లో చైతన్య డిసబుల్ వెల్ఫర్ సొసైటీ వారు వారి సొసైటీ లో వికలాంగుల కుటుంబ%శీ% లోని మొత్తం ఓట్లు సుమారుగా 350ఓట్లను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి మంత్రి కేటీఆర్ కు మద్దతుగా ఏకగ్రీవంగా తీర్మానం చేసి రాష్ట్ర నాయకులు సెస్ చేర్మెన్ చిక్కాల రామారావు, తంగళ్లపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గజభింకర్ రాజన్న వారి మద్దతు తీర్మానం అందించారు.ఈ కార్యక్రమం లో జిల్లా బిఆర్ఎస్ యూత్ నాయకులు కట్ట రవి కుమార్, కొత్త సంతోష్ కందుల్ నాగనాథ్, నూతి అయోధ్య, బాల మహేష్, స్తంభం పల్లి ఆంజనేయులు, లక్ష్మన్ చారి, లత, పద్మ, కొక్కుల మహేష్, శేఖర్, శ్రీధర్ మరియు కెసిఆర్ నగర్ వికలాంగులు పాల్గొన్నారు.



## ప్రచారంలో దూసుకుపోతున్న కారు

**సూర్య సిరిసిల్ల టౌన్**



అసెంబ్లీ ఎన్నికలు మరికొన్ని రోజులు ఉండడంతో సిరిసిల్ల పట్టణ కారు పార్టీ గేరుమార్చింది.ఉన్న సమయాన్ని వృధా చేయకుండా ప్రతి గడప గడపకు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేసి కేటీఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు ప్రచారాన్ని స్పీడ్ పెంచారు.గతంలో కంటే అధిక మెజార్టీయే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.ప్రచారానికి నాలుగు రోజులే గడువు ఉండడంతో గులాబీ దళం ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు. పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో ప్రచార స్పీడ్ పెంచారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి పథకాలను,రానున్న పథకాలను ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని సూచిస్తున్నారు.మూడోసారి అధికారంలోకి వస్తే పథకాలన్ని ప్రజలకు చేరువవుతాయని ప్రజలకు వెల్లడిస్తున్నారు.అంతే కాకుండా గత కాంగ్రెస్ ప్రభుత్వంలో బతుకులు ఏవిధంగా ఉండేవని, గులాబీ తొమ్మిదినర పాలనలో బతుకులు ఏవిధంగా మారాయో ఆలోచించాలని పేర్కొంటున్నారు.మాయ మాటలతో ముందు కొస్తున్న కాంగ్రెస్,బిజెపి పార్టీల మాటలు నమ్మి ఓటు వేస్తే మన బతుకులు అందాకారంలోకి వెల్లుతాయని పట్టణ ప్రజలకు వివరిస్తున్నారు. ఆలోచించి అభివృద్ధి చేసిన కేటీఆర్ కు అండా ఉండి మరింత అభివృద్ధి చేసుకుందామని చెబుతున్నారు.ప్రతీ వార్డు అధ్యక్షులు,వార్డు కౌన్సిలర్ లు ఉదయాన్నే తమ ప్రచారాన్ని ప్రారంభిస్తున్నారు.ఇంటి ఇంటికి వెళ్లి పథకాలను వివరిస్తూ ఇప్పటికే ప్రజల మనసుల్లో బిఆర్ఎస్-కారు గుర్తు ఉండిపోయేలా ప్రచారం చేశారు.ప్రతి ఇంటికి గులాబీ పార్టీ నాయకులు ఐదు నుండి ఆరుసార్లు వచ్చి కలిసి వెళ్లడం జరుగుతుంది.

## ప్రగతి,విస్డం పాటశాలలో మాక్ పోలింగ్ నిర్వహణ.

**సూర్య,రాయికల్**



విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని,ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో రాయికల్ పట్టణంలోని ప్రగతి,విస్డం ఉన్నత పాఠశాలల్లో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు.ఒక్కో విభాగంలో ముగ్గురు విద్యార్థులు చొప్పున పోటీపడ్డారు.ఈ ఎన్నికల అవగాహన ప్రక్రియలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడంపై విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్, ఏద్దండి ముత్యపు రాజు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు కూడా ఎన్నికలపై అవగాహన కల్పించాలని,ఉద్దేశంతో నో బ్యాక్ డే సందర్భంగా శనివారం రోజు ఎలక్షన్ ప్రక్రియ నిర్వహించినట్లు తెలిపారు.పాఠశాల ఉపాధ్యాయులు రిటర్నింగ్, ప్రిసైడింగ్, ఎన్నికల కమిషనర్ గా, పోలింగ్ ఏజెంట్లుగా బాధ్యతలు నిర్వహించారు. పాఠశాల స్కౌట్ విద్యార్థులు కంట్రోలింగ్ ప్రక్రియను కొనసాగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్, కరస్పాండెంట్ బాలె జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా నిర్లక్ష్య పాలనలను ఎండగట్టాలి

**సూర్య మేడిపల్లి/బీమారం**

మేడిపల్లి,బీమారం రెండు మండలాల లోని మేడిపల్లి,కొండాపూర్,బీమారం మన్నేగూడెం గ్రామాలలో భారత్ బచావో, తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సంస్థలు సంయుక్తంగా శనివారం రోజు కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా భారత్ బచావో జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ పిట్టల నారాయణ,తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యుడు,జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ పొన్నం రాజ మల్లయ్య లు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్యాన్ని,నిరంకుశ పాలనలను ఎండగడుతూ బీ జె పీ,బీ అర్ ఎస్,ఎం ఐ ఎం కుటమీలకు ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పి బలమైన లీడర్లను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు రాపోలు సత్యనారాయణ, ఏద్దండి భూమయ్య,చెరుకూరి రాజేశం,నారవేని నరేష్ లు పాల్గొన్నారు.



## సెస్ చైర్మన్ ఎన్నికల ప్రచారం

**సూర్య తంగళ్లపల్లి**

కస్బే కట్కూర్ గ్రామంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు భారీ ర్యాలీ నిర్వహించి, మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని, 30వ తేదీన జరిగే పోలింగ్ లో కారు గుర్తుకు ఓటు వేసి లక్షకు పైగా మెజార్టీ అందివ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడిగల మానస రాజు,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, సర్పంచ్ వలకొండ వేణుగోపాలరావు, వైస్ ఎంపీపీ అంజయ్య, మాజీ సర్పంచ్ పొన్నం లక్ష్మణ్, జూపల్లి వెంకట్రావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మల్కాపేట బిడ్డకే మా మద్దతు

**- చల్మెడకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేసిన కోనరావుపేట మండల గౌడన్నలు**

**- గౌడన్నల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా, రాబోయే రోజుల్లో వారికి అండగా ఉంటా**

**- బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు**



**సూర్య కోనరావుపేట**

నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకే తాము ఓటు వేసి, బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావునే భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని కోనరావుపేట మండల గౌడ సంఘం సభ్యులు ప్రకటించారు. శనివారం మండలంలోని మల్కపేట గ్రామంలో ఏర్పాటు చేసిన మండల గౌడన్నల ఆత్మీయ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ-రాఘవ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు సమక్షంలో ఈ మేరకు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ తమ గుండెల నిండా అభివృద్ధి ప్రదాత, చేతివృత్తులు, కుల వృత్తుల వారిని ఆదుకున్నా ఆపథ్బంధావుడు సీఎం కేసీఆర్ ఉన్నారని, అలాంటి వ్యక్తి మళ్ళీ ఒకసారి ముఖ్యమంత్రి అవుతేనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, అందుకే 30వ తేదీన జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి, సీఎం కేసీఆర్ పంపిన మల్కపేట ముద్దు బిడ్డ చల్మెడ లక్ష్మీ నరసింహా రావును భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ మండలంలోని గౌడ సోదరులందరూ ఏకగ్రీవంగా మద్దతు తెలపడాన్ని స్వాగతిస్తున్నానని, గౌడ సోదరుల సంక్షేమానికి బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వం ఎంతో చేసిందని, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు తాటి, ఈత వనాలను పెంపునకు కృషి చేసిందని, హైదరాబాద్ నగరంలో నీరా కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని, గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా రాష్ట్రంలోని గీత కార్మికులకు పెన్షన్ అందిస్తుందని, అందుకే మళ్ళీ ఒకసారి కారు గుర్తుపై ఓటు వేసి బి.ఆర్.ఎస్ పార్టీని గెలిపిస్తే, సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే మరిన్ని సంక్షేమ ఫలాలు అందుతాయని సూచించారు. ఏకతాటిపైకి వచ్చి తనకు సంపూర్ణ మద్దత్తు తెలిపిన మండలంలోని గౌడ సోదరులకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ చంద్రయ్య గౌడ్,మండల గౌడ సంఘం అధ్యక్షులు అబ్బసాని శంకర్ గౌడ్,మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య,మార్కుఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య యాదవ్,ప్యాక్స్ డైరెక్టర్లు జవ్వాజి దేవయ్య గౌడ్,కాసరపు శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి,మండల గౌడ సంఘం నాయకులు శ్రీకాంత్ గౌడ్,జీవన్ గౌడ్,దేవయ్య గౌడ్,ప్రసాద్ గౌడ్,మహేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,అన్ని గ్రామాల గౌడ సంఘం అధ్యక్షులు, సభ్యులు,ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గౌడ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే....

**-కేసీఆర్ సర్కార్ మళ్లీ రావాలి -అభివృద్ధి పథంలో రామగుండం నియోజకవర్గం**

**-ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్**



**సూర్య-గోదావరిఖని:**

కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రాన్ని సంక్షేమంలో భారత దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపిన సంక్షేమ సారధీ సిఎం కేసీఆర్ కు తెలంగాణ ప్రజలు మద్దతుగా నిలువాలని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 25, 46 డివిజన్ లలో ఎన్నికలు ప్రచారాన్ని చందర్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మంగళ హారతులతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మె ల్యే చందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్య మంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ప్రజారంజక పాలనను కొనసాగిస్తున్నారని అన్నారు. 2018లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కరోనాతో రెండేళ్ల పాటు రామగుండంలో అభివృద్ధి కుంటు పడిందని, ఆ తర్వాత కోట్లాది రూపాయ లతో ఎక్కడా కూడా రాజీ పడకుండా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు.



అభివృద్ధి సంక్షేమ విషయంలో ఏనాడు కూడా మడమ తిప్పలేదని, రామగుండం నియోజ కవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తు న్నానని చెప్పుకొచ్చారు. ఆసరా పెన్షన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీ బందు ఇలా అనేక పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతుందని వివరించారు. ఎన్నికల టూరిస్ట్ గా పిలువబడే కాంగ్రెస్, బిజెపి నాయకులు అధికార దాహం కోసం పరితపిస్తున్నారే తప్ప వారికి ప్రజా ఏమాత్రం పట్టదనే వాస్తవ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. డబ్బు సంచులతో వస్తున్న ఆయా పార్టీ నాయకులను తరిమి కొట్టా లని ఆయన పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ మన ఆడబిడ్డల సంక్షేమం కోసం ఆరోగ్య మహిళ పథకాన్ని ప్రవేశపెట్టారని, ప్రతి మంగళవారం శరీరంలో చిన్న ఆరోగ్య సమస్య ఉన్న స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వైద్య చికిత్స చేయించు కోవాలని కోరారు. గత పాలకుల కంటే గత మూడేళ్ల కాలంలోనే రామగుండం అన్ని విధాలు అభివృద్ధి చేశానని అన్నారు. అదేవిధంగా పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు రామగుండం ను దత్తత తీసుకుం టానని ఇచ్చిన హామీతో రాబోయే కాలంలో రామగుండం మరింతగా అభివృద్ధి చెందుతుందని చందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ ను హ్యాట్రిక్ సీఎం చేయడంతో పాటు తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇంకాఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు, నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, అడ్డాల రామస్వామి, నూతి తిరుపతి, బిక్షపతి, జిమ్మి బాబు, చిప్ప రాజేష్, ఆడెపు రాజేశం, దేవి లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో ఖాళి అవుతున్న కారు...

**- ఎమ్మెల్యే తీరుపై అసమ్మతితో ఇతర పార్టీలోకి వెళ్తున్న క్యాడర్...**

**సూర్య కరీంనగర్**

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పెద్దపెల్లి నియోజకవర్గంలో రాజకీయాలు రోజురోజుకు ఆసక్తిగా మారుతున్నాయి ప్రస్తుత బిఆర్ఎస్ ఎమ్మెల్యే దాసరి పై అసమ్మతి రాగం వినిపిస్తున్న నేతలు కార్యకర్తలు కారు దిగుతుండగా పెద్దపెల్లిలో కారు ఖాళీ అవుతున్నట్లు కనిపిస్తుంది. మరి కొంతమంది కారులోనే ఉంటూ చేతులెత్తుతున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొందరికి మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వడం కొందర్ని పట్టించుకోకుండా చులకనగా చూస్తుండడంతో అసమ్మతి రాజేస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించే సమయంలోనే పెద్దపల్లిలో దాసరికి టికెట్ ఇవ్వద్దని సొంత పార్టీ నేతలే అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. దాసరి టికెట్ ఇస్తే తప్పకుండా ఓడిస్తామని బహిరంగంగానే తెలిపారు. అనంతరం దాసరికి టికెట్ ఇవ్వడంతో వారంతా ఇతర పార్టీలలోకి వెళ్లారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం వెళ్లిన సమయంలో దాసరికి నిరసనలు నిలదీతలు ఎదురవుతున్నాయి. ప్రజలలో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుంది. పార్టీలో తాను నమ్మిన వారంతా ఇతర పార్టీలోకి వెళ్లడంతో ఎమ్మెల్యేకు ఒంటరి, ఓటమి భయం పట్టుకుందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి ఇతర పార్టీలో నుండి బీఆర్ఎస్ లోకి వచ్చిన కొంత మంది గతంలో దాసరిని తీవ్రంగా విమర్శించిన వారే దీంతో ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదు తెలియని పరిస్థితులలో దాసరి ఉన్నాడు.

**రోజురోజుకు కాంగ్రెస్ లో పెరుగుతున్న జోష్...**



నియోజకవర్గంలో హస్తం గాలివీస్తుండడం ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతుండటంతో కాంగ్రెస్ లో రోజురోజుకు జోష్ పెరుగుతుంది. డిసెంబర్ 3న ఎలాంటి ఫలితాలు వెలబడతాయో తెలియదు కానీ ప్రస్తుతం జరిగే కొన్ని సర్వేల్లో మాత్రం అనూహ్యమైన ఫలితాలు వస్తున్నాయి కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ప్రచారంలోనూ జోరు పెంచుతూ పోతుంది. తెలంగాణ ఇచ్చింది తామేనని చెప్పుకోవడంతోపాటు పదేళ్ల పాలనపై ఉన్న వ్యతిరేకతను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ వినూత్న రీతిలో ప్రచారం చేస్తుంది. దొరల తెలంగాణ వద్దు ప్రజల తెలంగాణ కావాలంటూ ఎన్నికల ప్రచారం దూకుడుగా చేస్తుంది. నియోజకవర్గంలో హస్తం శ్రేణుల జోష్ చూస్తుంటే పెద్దపెల్లి గడ్డ.. కాంగ్రెస్ అడ్డా.. కాబోతున్నట్లు తెలుస్తుంది



# కాంగ్రెస్ తోనే ప్రజల కష్టాలు పోతాయి

**- కాంగ్రెస్ అభ్యర్థి ఓడితెల ప్రణవ్**

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని పలు వార్డులలో తో పాటు పాత మార్కెట్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుల 2లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని, ఇల్లు లేని నిరుపేదలకు 5లక్షల రూపాయలతో నిర్మాణం చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుం దన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్, ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. అటు నోటిఫికేషన్ జారీ, ఇటు పేపర్ లీకేజీ చేసిన ప్రభుత్వం బీఆర్ ఎస్ కాదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీగా కౌశిక్ రెడ్డి మూడేళ్ళ నుండి ఎందుకు అభివృద్ధి చేయలేదన్నారు. పది సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు 400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వలేదన్నారు. ఉప ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే ఈటల ఏ ఒక్క పనైనా చేసిండా చెప్పాలన్నారు. హుజురాబాద్ నుండి వెళ్లి గజ్వేల్ లో పోటీ చేసిన ఈటలకు ఎందుకు ఓటేయాలన్నారు. బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు మోసం చేసేవి ఈ పార్టీలకు ఓటు వేయద్దు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6గ్యారంటీలను పక్కగా అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 80పైగా సీట్లు వస్తాయని సర్వేలు చెబుతున్నాయన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటా అన్నారు ఆయన వెంట పొన్గంటి మల్లయ్య తుమ్మేటి సమ్మిరెడ్డి అరకాల వీరేశలింగం కసుబోజుల వెంకన్న ములుగురి సదయ్య దాసరి భూమయ్య సాయిని రవి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...